## యోగాలో వసంత లక్ష్మి గిన్నిస్ రికార్డ్





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** యోగాలో పరిపూర్ణత గావించిన వసంత లక్ష్మి గిన్నిస్ రికార్డులోకి ఎక్కారు. గతంలో సమకోనాసనంలో గం.3.22 ని. రికార్డ్ ఉండగా, గం. 3.48 ని. ఆసనంలో ఉండి దానిని అదిగమించి రికార్డును సాధించారు. నిజామాబాద్ గరంలోని సుభాష్ నగర్ లో గల దయానంద యోగ కేంద్రం సంచాలకుడు రాంచందర్ దగ్గర శిక్షణ పొందారు. రికార్డ్ సాధించిన వసంత లక్ష్మిని, శిక్షకుడు రాంచందర్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ అభినందించారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతిపక్షం - ప్రజలకోసం

నిజామాబాద్, కామారెడ్డి

సోమవారం 30 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04


## మాది భయపడే రక్తం కాదు...

# భయపెట్టే రక్తం

- నేను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డను దేనికీ భయపడను
- ఎన్ని ఇబ్బందులు కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి అన్ని ఎదురించి వచ్చాను
- కేసీఆర్ ను ఎదుర్కొనే ధైర్యం, దమ్ములేక నాపై, కేటీఆర్ పై అక్రమ కేసులు
- మేము తప్పు చేయలేదు.. భయపడే ప్రసక్తే లేదు





***ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:***

నేను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డను దేనికీ భయపడనని, ఎన్ని ఇబ్బందులు కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి అన్ని ఎదురించి వచ్చానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం మొదటి సారి నిజామాబాద్ కు విచ్చేసిన సందర్భంగా ఇందల్ వాయి టోల్ ప్లాజా నుంచి బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ గా వచ్చి నిజామాబాద్ లోని ఎస్ ఎఫ్ ఎస్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..కేసీఆర్ ను ఎదుర్కొనే ధైర్యం, దమ్ములేక నాపై, కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.మాది భయపడే రక్తం కాదు

### తప్పుచేసి కుటుంబాలకు

## తీరని శ్లోకం మిగిల్చారు?.




### నగరంలోని అన్ని డివిజన్ ల

## అభివృద్ధికి కృషి చేస్తా

**- నూడా ఛైర్మన్ కేశ వేణు**



## కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు రక్త పరీక్షలు



**నాగిరెడ్డి పేట్(ఎల్లారెడ్డి),డిసెంబర్29(ప్రజాజ్యోతి):** భవన మరియు ఇతర నిర్మాణ రంగాల చెందిన కార్మికులకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో సిఎస్ సి సంస్థ నుంచి ఆదివారం ఎల్లారెడ్డి లోని బిందర్ లో కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పాల్గొని తెలంగాణ ప్రభుత్వం మరియు కార్మిక శాఖ అందిస్తున్న సేవలను కార్మికులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే ప్రతి కార్మికుడు లేబర్ కార్డు చేయించుకోవాలని మరియు వాళ్లను ఏదైనా సమస్య ఉంటే నాయకులకు తెలపాలని నాయకుడు వాళ్ళకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వాళ్ల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి హెల్త్ క్యాంప్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ నాయక్ జిల్లా కోఆర్డినేటర్ సాయన్న ఎల్లారెడ్డి మండల కార్మిక నాయకులు జిల్లా కోశాధికారి ధ్యానబోయిన శ్యామ్ మేస్త్రి, బెల్దర్ తూకారాం, సంగమేశ్వర్ మేస్త్రి, గణేష్ మేస్త్రి, అబ్దుల్ రజాక్,జిల్లా ప్రచార కార్యదర్శి పాల్గొన్నారు.

## గంజాయి , డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు...



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి హన్మంతరావు గారి ఆదేశాల మేరకు నూతన సంవత్సర సందర్భంగా యువత అదుపులో ఉండాలని ఎలాంటి గంజాయి , డ్రగ్స్ జోలికి వెళ్ళొద్దని , అనుమతి లేని ప్రదేశాల్లో మద్యం తాగిన , హెూటల్స్ లో కానీ,దాబా లో గాని, బహిరంగ ప్రదేశాల్లో కానీ మద్య సేవించిన కఠిన చర్యలు తీసుకోబడుతాయు అని, మరియు ఫంక్షన్ హాల్స్ లో అయితే ఖచ్చితంగా ప్రొహిబిషన్ మరియు %వఇఎఅంవ% డిపార్ట్మెంట్ అనుమతి తీసుకోవాలని కామారెడ్డి సీఐ విజయకుమార్ తెలిపారు. ఇతర రాష్ట్రాల మద్యం ను తీసుకు రావద్దని , వస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోబడుతాయు అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా కామారెడ్డి ఎక్సైజ్ జిల్లా పరిధి లో (04) ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసామని, కేసుల్లో పట్టుబడితే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# మాది భయపడే రక్తం కాదు.. భయపెట్టే రక్తం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

నేను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డను దేనికీ భయపడనని, ఎన్ని ఇబ్బందులు కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి అన్ని ఎదురించి వచ్చానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం మొదటి సారి నిజామాబాద్ కు విచ్చేసిన సందర్భంగా ఇందల్ వాయి టోల్ ప్లాజా నుంచి బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ గా వచ్చి నిజామాబాద్ లోని ఎన్ ఎఫ్ ఎస్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..కేసీఆర్ ను ఎదుర్కొనే ధైర్యం, దమ్ములేక నాపై, కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.మాది భయపడే రక్తం కాదు భయపెట్టే రక్తమని గుర్తు చేశారు.మేము తప్పు చేయలేదు, భయపడే ప్రసక్తే లేదని అన్నారు. పేరు మర్చిపోయినా, రైతులు భూములు ఇవ్వకపోయినా సీఎం రేవంత్ రెడ్డి కేసులు పెడుతున్నారని, ముఖ్యమంత్రి పేరు మర్చి పోయిన కేసులు పెడుతున్నారని అన్నారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికే అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయన్నారు. పోరాటం చేసి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన వాళ్లమని గట్టిగా నిలబడుతామన్నారు. ప్రజల పక్షనా పోరాటం చేస్తామన్నారు. డిగ్రీ చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీల పంపిణీ ఏమైంది? మహిళలకు నెలకు రూ. 2500, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇవ్వలేదని అన్నారు. మైనారిటీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కార్ అమలు చేయలేదని గుర్తు చేశారు. బీరాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పెన్షన్లు మొత్తాన్ని పెంచలేదని, మనం ఊరుకుంటే ప్రభుత్వం కదలదని, ప్రతీ ఒక్కరు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు.గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, విద్యార్థులు, రైతులు, మహిళలను, ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు పీపుల్స్ ఫ్రెండ్లీ పోలిసింగ్ పోయి, రాష్ట్రంలో కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ నడుస్తోందన్నారు. రాష్ట్రంలో పోలీసు జులుం నడుస్తున్నదని, కేసీఆర్ ప్రవేశపెట్టిన మంచి పనులను ప్రభుత్వం కొనసాగించాలని, రాబోయేది గులాబీ జెండా శకమే అని అందులో సందేహమే లేదన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే నని జోస్యం చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాపై ప్రభుత్వం మాట్లాడడం లేదని ఆరోపించారు. గురుకులాలను నడడానికి కూడా ప్రభుత్వానికి చేతకావడం లేదని,ఇప్పటికే 57 మంది పిల్లలను పొట్టనపెట్టుకున్నారన్నారు ఇంకెంత మందిని పొట్టనపెట్టుకుంటారని ప్రశ్నించారు. ఉద్యోగాల పేరిట సీఎం రేవంత్ రెడ్డి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పటి వరకు కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకే ఉద్యోగాలు ఇస్తున్నారు. మహిళలక ఉచిత బస్సు అని చెప్పి బస్సుల సంఖ్య తగ్గించారని, సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడని ఆయన ఎట్లా చెబితే అట్ల వింటూ తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ మాతను ఏర్పాటు చేశారన్నారు.మన తెలంగాణ తల్లి మనకు కావాలని, తెలంగాణ తల్లి మాదిరా.. కాంగ్రెస్ తల్లి మీదిరా.. అంటూ నినాదాలు చేశారు.మన పొట్టమీదనే కాదు.మన సంస్కృతిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తున్నదన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలకు పాల్పడినా భయపడే ప్రసక్తే లేదని మళ్లొకసారి నిజామాబాద్ పవర్ ను సీఎం రేవంత్ రెడ్డికి రుచి చూపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, విజి గౌడ్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య బంధుమిత్ర ఆత్మీయ సమ్మేళనం

**- ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి**

**- ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి 20 లక్షల రూపాయలు భూమి వితరణ**

**తాడ్వాయి డిసెంబర్ 29(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఆర్యవైశ్య బంధుమిత్రుల ఆత్మీయ సమ్మేళనం తాడ్వాయి మండలం అబ్దుల్ నగర్ లో పైడి ఎల్లారెడ్డి అతిథి గృహంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, శాస్త్రవేత్త, పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దేశ అభివృద్ధిలో ఆర్యవైశ్యుల కీలకపాత్ర పోషిస్తున్నారని, సమాజం పట్ల ఆర్యవైశ్యులు బాధ్యతగా వ్యవహరిస్తారని కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి పైడి ఎల్లారెడ్డి 20 లక్షల రూపాయలు




లేదా 20 లక్షల విలువ గల భూమి నీ అందజేస్తానని ఆర్యవైశ్యులకు మాట ఇవ్వడం జరిగింది. సమాజంలో ఉండే నిరుపేద ప్రజలకు నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకృష్ణ గుప్తా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు



నాగభూషణం గుప్తా, సుదర్శన్ గుప్తా ,రాములు గుప్తా, లింగం గుప్తా, గంగా చరణ్ గుప్తా, రాజు గుప్తా, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

